

గన్నేరువరం: పారువెల్లలో బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేస్తూ కారుగుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న నాయకులు



మానకొండూర్ రూరల్ : ముంజంపల్లిలో బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు

# బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

- రాజన్న సిరిసిల్ల జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు
- ఇల్లంతకుంట మండలంలో ఎన్నికల ప్రచారం



ఇల్లంతకుంట: ఆరెపల్లిలో కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, నాయకులు

ఇల్లంతకుంట, నవంబర్ 2: ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని రాజన్న సిరిసిల్ల జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, నాయకులు కోరారు. గురువారం మండల కేంద్రం తోపాటు పొత్తూరు, అనంతగిరి, ఆరెపల్లి, తాళ్లపెల్లి, పెద్దలింగాపూర్ గ్రామాల్లో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తరపున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాతే అభివృద్ధి జరిగిందని, ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. 50 ఏండ్ల పాలనలో కాంగ్రెస్ పార్టీ చేసిందేమీ లేదని విమర్శించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మామిడి సంజీవ్, ఏఎంసీ వైస్ చైర్మన్ ఎంఢ్ర చందన్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, సర్పంచులు సిద్ధం శ్రీనివాస్, కూనబోయిన భాగ్యలక్ష్మి, గొడిసెల జితేందర్, చింతలపెల్లి తిరుపతి రెడ్డి, ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్య, గొట్టెపర్తి పరశురాం, ఉప సర్పంచ్ సాదుల్, నాయకులు కూనబోయిన బాలరాజు, ఉస్మాన్, భాస్కర్, రాములు, శ్రీనివాస్, శంకర్, తిరుపతి, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ మధు పాల్గొన్నారు.

***మానకొండూర్‌లో..***

మానకొండూర్ రూరల్, నవంబర్ 2: మండలంలోని ముంజంపల్లి, వన్నారం, శ్రీనివాస్‌నగర్, వెల్ది, అన్నారం, వేగురుపల్లి, కొండపల్కల తదితర గ్రామాల్లో గురువారం ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కారుగుర్తుకు ఓటు వేసి పార్టీ అభ్యర్థి డాక్టర్ రసమయి బాలకిషన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. శుక్రవారం గంగిపల్లిలో సైతం ప్రచారాన్ని ప్రారంభిస్తున్నట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులతోపాటు పార్టీ అనుబంధ సంఘాల నేతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

***గన్నేరువరంలో..***

గన్నేరువరం, నవంబర్ 2: మండలంలోని పారువెల్ల, గుండ్లపల్లి, గన్నేరువరం, మైలారం గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తరపున పారీట నాయకులు,కార్యకర్తలు గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఓటర్ల వద్దకు వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి, మ్యానిఫెస్టోలోని అంశాలను వివరించారు. అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా రసమయి బాలకిషన్‌ను మూడోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ మోహన్ రెడ్డి, నాయకులు బూర వెంకటేశ్వర్, తిరుపతి రెడ్డి, మహేందర్ రెడ్డి, లక్ష్మణ్, రాములు, సత్తయ్య, రాజమల్లు, వెంకటమల్లు తదితరులు పాల్గొన్నారు.

***తిమ్మాపూర్‌లో..***

తిమ్మాపూర్ రూరల్, నవంబర్ 2: మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్ తరపున ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ప్రభుత్వం పథకాలు, మేనిఫెస్టోలోని అంశాలను ఓటర్లకు వివరించి కారు గుర్తుపై ఓటు వేసి పార్టీ అభ్యర్థి రసమయి బాలకిషన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



తిమ్మాపూర్ రూరల్: మన్నెంపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



కాంగ్రెస్ నాయకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి

## బీఆర్ఎస్‌లో చేరిక

తిమ్మాపూర్ రూరల్, నవంబర్ 2: మండలంలోని నల్గొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీటీసీ మార్క కనకయ్యతో పాటు నాయకులు గురువారం తిమ్మాపూర్‌లో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రసమయి బాలకిషన్ వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు రావుల రమేశ్, రాష్ట్ర నాయకుడు దేవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడికి సన్మానం

తిమ్మాపూర్ రూరల్, నవంబర్ 2: మండలంలోని పోలంపల్లి జిల్లా ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న దొంత శ్రీనివాస్ ప్రధానోపాధ్యాయుడిగా పదోన్నతిపై పెరికపల్లి జడ్పీహెచ్ఎస్‌కు బదిలీపై వెళ్లగా, గురువారం పాఠశాలలో ఆయనను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పోలంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వంగ శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట రవీందర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మోయతుమ్మెద వాగులో దూకిన యువకుడు

### కొనసాగుతున్న గాలింపు చర్యలు



అభిలాష్ (ఫైల్)

తిమ్మాపూర్, నవంబర్ 2: కుటుంబ కలహాలతో ఓ యువకుడు మోయతుమ్మెద వాగులో దూకాడు. ఎల్ఎండీ ఎస్ఐ ప్రమోద్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గన్నేరువరం మండలం ఖాసీంపేట గ్రామానికి చెందిన సందబోయిన అభిలాష్ అలియాస్ టింకు(28) బుధవారం రాత్రి ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. రాత్రి 10గంటల సమయంలో రేణికుంట శివారులోని మోయతుమ్మెద వాగుపై ఉన్న బ్రిడ్జిపై నుంచి దూకాడు. హైదరాబాద్ వైపు వెళ్తున్న ఓ కోళ్ల వ్యాను డ్రైవర్ గుర్తించి టోల్ సిబ్బందికి తెలుపడంతో వారు పోలీసులకు సమాచారం అందించారు. ఈ క్రమంలో 'నాకేం ప్రాబ్లమ్స్ లేవు. లవ్ ఎఫైర్ కూడా లేదు. ఫ్యామిలీ ప్రాబ్లంతోనే ఈ డిసిషన్ తీసుకుంటున్న. చింటూ.. అమ్మానాన్న జాగ్రత్త' అని తమ్ముడికి చెప్తూ వాట్సప్ స్టేటస్ పెట్టుకున్నాడు. దీంతో వాగులో దూకింది టింకూనే అని గుర్తించిన పోలీసులు గురువారం తెల్లవారుజామున్నే గాలింపు చర్యలు చేపట్టారు. గజ ఈతగాళ్లు, రెస్క్యూ టీం చేరుకుని సాయంత్రం వరకు వెతికినా ఆచూకీ లభ్యం కాలేదు. కుటుంబసభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి

- కలెక్టర్ పమేలాసత్పతి



మానకొండూర్: నిర్వాహకులకు సూచనలు చేస్తున్న కలెక్టర్ పమేలాసత్పతి

మానకొండూర్, నవంబర్ 2: వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు అన్ని సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ పమేలాసత్పతి ఆదేశించారు. గురువారం మానకొండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రం నిర్వాహకులకు పలు సలహాలు సూచనలు చేశారు. వడ్ల కొనుగోళ్లను వేగవంతం చేయాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లర్లకు రవాణా చేసేలా వాహనాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, ఏఎంసీ కార్యదర్శి నారా మనోహర్, కేంద్రం ఇన్‌చార్జి లక్ష్మయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## నామినేషన్ ఏర్పాట్ల పరిశీలన

మానకొండూర్ రూరల్, నవంబర్ 2: నేటి నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానున్న క్రమంలో మానకొండూర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో చేపట్టిన ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి పరిశీలించారు. నామినేషన్ ప్రక్రియ ముగిసే వరకు కార్యాలయంలో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థులకు వారు చేసే ఖర్చులు, నిర్వహించాల్సిన రికార్డుల గురించి తెలియజేయాలన్నారు. అనంతరం ఆర్వో కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ ఫెసిలిటేషన్ సెంటర్, నామినేషన్ పేపర్లు అందించే కౌంటర్, సెక్యూరిటీ డిపాజిట్ కౌంటర్, కంట్రోల్ రూమ్‌లను పరిశీలించారు. కార్యక్రమంలో మానకొండూర్ రిటర్నింగ్ అధికారి అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, తహసీల్దార్ ఎన్నికల అధికారి రాజు, ఎన్నికల సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## రైతులు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

మానకొండూర్, నవంబర్ 2: ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని జిల్లా మార్కెటింగ్ అధికారి పద్మావతి సూచించారు. గురువారం మానకొండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో 'హాకా' ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. కష్టపడి ధాన్యాన్ని పండించిన రైతులు తక్కువ ధరకు దళారులకు అమ్మి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్నిరకాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. కార్యక్రమంలో హాకా డీఎం కృష్ణయ్య, డీఎస్వో సురేశ్‌రెడ్డి, సీఎస్‌సీ డీఎంలు రజనీకాంత్, రంజిత్‌కుమార్, ఏఎంసీ కార్యదర్శి నారా మనోహర్, సెంటర్ ఇన్‌చార్జి బోయిని లక్ష్మణ్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

గన్నేరువరం, నవంబర్ 2: ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ చందా నరసింహారావు తెలిపారు. గురువారం మండలంలోని ఖాసీంపేట గ్రామంలో గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనుమతి లేని సభలకు వెళ్లవద్దన్నారు. రాత్రి పది గంటల తర్వాత ఎలాంటి సమావేశాలకు అనుమతి ఉండదన్నారు. అలాగే రూ. 50 వేల కంటే ఎక్కువ నగదు తీసుకెళ్లవద్దని, గ్రామాల్లో ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నా అనుమతి తీసుకోవాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం వితరణ

శంకరపట్నం, నవంబర్ 2: మండలంలోని ఆముదాలపల్లి గ్రామానికి చెందిన బొంగోని సరమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, గురువారం బాధిత కుటుంబానికి పంచాయతీ పాలకవర్గ సభ్యులు 50 కిలోల బియ్యం వితరణ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బత్తుల మానస, ఉప సర్పంచ్ కన్నబోయిన సమ్మయ్య, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు పెద్ది శ్రీనివాస్‌రెడ్డి, వార్డు సభ్యురాలు వీరెల్లి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## నిబద్ధతతోనే ఉపాధి అవకాశాలు

తిమ్మాపూర్, నవంబర్ 2: చదువుతున్నప్పుడు నిబద్ధతతో ఉంటేనే ఉపాధి అవకాశాలు మెరుగ్గా లభిస్తాయని వాగేశ్వరి విద్యాసంస్థల ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. గురువారం మండలంలోని రామకృష్ణకాలనీలో గల కళాశాలలో బిజినెస్ మేనేజ్‌మెంట్, కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగాల్లో నూతనంగా చేరిన విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాలలోని వనరులను వినియోగించుకొని, నాలెడ్జ్ పెంచుకోవాలని సూచించారు. అలాగే కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ డా శర్మ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పరిణతి చెందాలని సూచించారు. కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్లు వినోద్, ప్రకాశ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, హెచ్‌వోడీలు డాక్టర్ బాపూజీ, డాక్టర్ హరిప్రసాద్‌శర్మ, అధ్యాపకులు పాల్గొన్నారు.